టీచింగ్ లెర్నింగ్ విధానంలో మార్పులను అందిపుచ్చుకోవాలి

- కృష్ణ యూనివర్సిటీ మాజీ వీసీ వెంకటయ్య
- ఎంజీయూలో విద్యాసదస్సు

సదస్సులో పాల్గొన్న ప్రొఫెసర్లు, కళాశాలల ప్రిన్సిపాల్స్

రామగిరి, అక్టోబర్ 3: మారుతున్న కాలానికి అనుగుణంగా టీచింగ్ లెర్నింగ్ విధానంలో వచ్చే మార్పులను అందిపుచ్చుకోవాలని ఏపీలో కృష్ణ యూనివర్సిటీ మాజీ వీసీ వి.వెంకయ్య సూచించారు. నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ స్కీం అండ్ పాలసీస్, ఎంజీయూ సంయుక్తంగా గురువారం 'ఫెసిలిటింగ్ క్వాలటీ అండ్ ఎక్సలెన్స్ ఇన్ హైయ్యారు ఎడ్యుకేషన్ ఇనిస్ట్యూషన్స్– ఏ అండ్ ఏ బై న్యాక్' అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యావ్యవస్థలో గతంలో కంటే కొత్త విద్యా విధానానికి అనుగుణంగా సమూలమైన మార్పులు వచ్చాయన్నారు. ఇంజినీరింగ్ విద్యలో లక్షమంది కోర్సు పూర్తి చేసి బయటికి వస్తే 25 శాతం మాత్రమే ఉద్యోగాలు సాధించగలుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓయూ మాజీ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ లక్ష్మీపతిరావు, సీఆర్ఐఎస్‌పీ రాష్ట్ర ప్రతినిధి కె.రమ, టాస్క్ ప్రతినిధులు రాఘవేంద్ర, ఆర్. సుంకిరెడ్డి పలు అంశాలపై వివరించారు. ఎంజీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి మాట్లాడుతూ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న విద్యా కోర్సులను చదువాలని కోరారు. ఎంజీయూ ఐక్యూఏసీ డైరెక్టర్ మిర్యాల రమేష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఓఎస్‌డీ ప్రొ॥ అంజిరెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి వై.ప్రశాంతి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణప్రియ, కామర్స్ అండ్ బిజినెస్‌మెనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ మారం వెంకటరమణారెడ్డి, ఆడిట్‌సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ సురేశ్‌రెడ్డి, నీలగిరి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్‌రెడ్డి, డిగ్రీ, బీఈడీ, ఎంఈడీ కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా చౌగోని రజిత

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు ధ్రువపత్రం అందిస్తున్న ఆర్డీఓ

నకిరేకల్, అక్టోబర్ 3 : నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా 9వ వార్డు కౌన్సిలర్ చౌగోని రజితా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక కోసం ప్రత్యేక కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. నల్లగొండ ఇన్‌చార్జి ఆర్డీఓ శ్రీదేవి ఎన్నికల అధికారిగా వ్యవహరించగా మొత్తం 17 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. చైర్‌పర్సన్ పదవి కోసం 9వ వార్డు కౌన్సిలర్ చౌగోని రజితా శ్రీనివాస్ పేరును 1వ వార్డు కౌన్సిలర్ కందాల భిక్షంరెడ్డి ప్రతిపాదించగా 16వ వార్డు కౌన్సిలర్ గర్షకోటి సైదులు బలపర్చారు. వేరే వారెవరూ పోటీ చేయక పోవడంతో చౌగోని రజితాశ్రీనివాస్ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం ఆమెకు నియామక పత్రం అందించి చైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ డి. బాలయ్య, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి, కౌన్సిలర్లు దైద స్వప్న, గాజుల సుకన్య, చౌగోని అఖిల, పన్నాల పావని, మట్టిపల్లి కవిత, యాసారపు లక్ష్మి, చింతా స్వాతి, చౌగోని రాములమ్మ, పోతుల సునీత, గడ్డం స్వామి, రాచకొండ సునీల్, బానోత్ వెంకన్న పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటుంది బీఆర్ఎస్ పార్టీ

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

కార్యకర్త కుటుంబానికి చెక్కు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే

తిరుమలగిరి(సాగర్), అక్టోబర్ 3 : బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. మండలంలోని నెల్లిక్ గ్రామ పంచాయతీ పరిధిలోని చెంచువానితండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సావిటి బాలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతడికి పార్టీ అందించిన ప్రమాద బీమా కింద రూ.2లక్షల మంజూరు కాగా గురువారం మాజీ ఎమ్మెల్యే అతడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు చెక్కు అందించారు. అనంతరం గ్రామానికి చెందిన పలు కుటుంబాలను, కార్యకర్తలను ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండధ్యక్షుడు పిడిగం నాగయ్య, నాయకులు కూరాకుల వెంకటేశ్వర్లు, పెద్దిరాజు, కార్తీక్, రమేశ్‌నాయక్, పాండునాయక్, మల్లిఖార్జున్, మేకపోతుల చంద్రయ్య, మొగిలయ్య, బుర్రి శ్రీను, ఇద్ది రాములు, మోహన్, చందర్, బానురాథోడ్, మంద శ్రీను, కాశయ్య, రామకృష్ణ, నర్సింగ్ శ్రీను, జనార్దన్, రావుల శ్రీను, బుర్రి రామయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

- హాజరైన 598 మంది అభ్యర్థులు

సెల్‌ఫోన్ వెలుగులో ధ్రువపత్రాలు పరిశీలిస్తున్న అధికారులు

రామగిరి, అక్టోబర్ 3: డీఎస్సీ 2024లో ర్యాంకు సాధించి 1:3లో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన గురువారం రెండవ రోజు కొనసాగింది. ఎస్‌జీటీతో పాటు స్కూల్ అసిస్టెంట్, ఎల్‌పీ, పీఈటీ అభ్యర్థుల ధ్రువపత్రాలను సైతం పరిశీలించారు. ఎస్‌జీటీ అభ్యర్థులకు 12 కౌంటర్లు, ఎస్ఏ, ఎల్‌పీ, పీఈటీలకు ఒక్కో కౌంటర్ చొప్పున ఏర్పాశారు. చేసి డీఈఓ భిక్షపతి స్వయంగా పర్యవేక్షించారు. రెండో రోజు ఎస్‌జీటీ కేటగిరిలో 543, ఎస్ఏ తెలుగు 20, హిందీ 6, ఉర్దూ 2, ఇంగ్లిశ్ 23, గణితం 16, ఫిజిక్స్ 3, బయోసైన్స్ 30, సోషల్ 41, ఎస్ఏ పీడీ 4, ఎల్‌పీ తెలుగు 19, హిందీ 9, ఉర్దూ 2, పీఈటీ 10 మంది మొత్తం 728 మంది అభ్యర్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. వర్షం నేపథ్యంలో డైట్ ప్రాంతంలో సాయంత్రం విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దాంతో అధికారులు సెల్‌ఫోన్స్ వెలుగులోనే ధ్రువపత్రాలు పరిశీలించారు.

నేడు, రేపు తప్పక హాజరు కావాలి : డీఈఓ

ఇప్పటి వరకు ఎస్‌జీటీ, ఎస్ఏ, ఎల్‌పీ, పీఈటీ విభాగాల్లో 1:3కి ఎంపికై సర్టిఫికెట్ పరిశీలనకు రాని అభ్యర్థులంతా ఈ నెల 4, 5 తేదీల్లో హాజరై సర్టిఫికెట్ల పరిశీలన చేసుకోవాలని డీఈఓ భిక్షపతి తెలిపారు. గురువారం నాటికి 728మంది హాజరవగా ఇంకా 766 మంది ఆయా కేటగిరిలో హాజరుకావాల్సి ఉందని పేర్కొన్నారు.

కురుమర్తిలో సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న గౌడసంఘం నాయకులు

కట్టంగూర్, అక్టోబర్ 3 : గౌడ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కురుమర్తి రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని గురువారం సంఘం నాయకుడు సోమగాని శంకర్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం గౌడ సంఘం నాయకులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు యర్కల సత్తయ్య, యర్కల శ్రీనివాస్‌గౌడ్, ఐతగోని రాములు, గౌడ సంఘం అధ్యక్షుడు కొంపెల్లి యాదయ్య, నాయకులు నిమ్మల సత్యనారాయణ, చెనగోని శ్రీనివాస్‌గౌడ్, పోగుల నగేశ్, ఐతగోని లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో మిర్యాలగూడ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ

మిర్యాలగూడటౌన్, అక్టోబర్3: యంగ్ ఇన్వాయిస్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ వారు ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీల్లో పట్టణానికి చెందిన విజయ్ డ్రాయింగ్ క్లాసెస్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు డ్రాయింగ్ ఉపాధ్యాయుడు విజయ్‌కుమార్ తెలిపారు. జి.విధుర్, పి.ఆద్య, కె.రిత్విక్ రెడ్డి, సీహెచ్. సాయికార్తీక్ బంగారు, జి.హర్షిత్‌గౌడ్, కె.మన్విత్‌రెడ్డి, సీహెచ్. శృతికీర్తన, డార్మిక్, తన్వి క, ఆరోహి, రాంసాయి, అన్విత, తేజశ్రీ జ్యూరీ అవార్డులు గెలుచుకున్నట్లు పేర్కొన్నారు. గురువారం విద్యార్థులను ఎంఈఓ బాలూనాయక్ అభినందించారు.

కుటుంబ డిజిటల్ కార్డు సర్వేను పకడ్బందీగా చేపటాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి
- జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రారంభమైన సర్వే

కట్టంగూర్ : రామచంద్రాపురంలో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్

మిర్యాలగూడ రూరల్: రుద్రారంలో సర్వేను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్

కట్టంగూర్, అక్టోబర్ 3 : కుటుంబ డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. మండలంలోని రామచంద్రపురం గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమాన్ని గురువారం అధికారులు ప్రారంభించగా.. కలెక్టర్ తనిఖీ చేశారు. డేటాలో ఉన్న అన్ని వివరాలను సేకరించడంతో పాటు ఆధార్‌కార్డు ఆధారంగా వయస్సును నిర్ధారించాలని, కుటుంబ సభ్యులు కోరినప్పుడు మాత్రమే వేరువేరుగా వివరాలను నింపాలని సూచించారు. ప్రజలు డిజిటల్ కార్డు సర్వే బృందాలకు తమ కుటుంబ సభ్యుల వివరాలను అందించి సహకరించాలన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్‌గా 12 ప్రాంతాలను ఎంపిక చేసి వివరాల సేకరణ కోసం 155 మంది సిబ్బందితో 36 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతకు ముందు తాసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట జడ్పీ సీఈఓ ఇంద్రకరణ్‌రెడ్డి తాసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఇన్‌చార్జి ఎంపీఓ చింతమల్ల చలపతి, సర్వే బృందం సభ్యులు పాల్గొన్నారు.

సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

మిర్యాలగూడ రూరల్ : ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్ సూచించారు. గురువారం మండలంలోని రుద్రారం గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ శేషగిరి శర్మ, బృదం సభ్యులు జమిల్ పాషా, వేణుగోపాల్, రమేశ్, షాహబాజ్ పాల్గొన్నారు.

ప్రజలు వివరాలు అందించి

నీలగిరి : డిజిటల్ కార్డుల సర్వే బృందాలకు ప్రజలు తమ కుటుంబ సభ్యుల వివరాలు అందించాలని నల్లగొండ ఇన్‌చార్జి ఆర్డీఓ శ్రీదేవి కోరారు. గురువారం నల్లగొండ పట్టణంలోని 4వ వార్డు కేశరాజుపల్లిలో జరుగుతున్న తెలంగాణ డిజిటల్ కార్డుల సర్వేను మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఆమె వెంట తాసీల్దార్ శ్రీనివాస్, సర్వే బృందం సభ్యులు ఉన్నారు.

- నందికొండ : నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని 11వ వార్డులో గురువారం కుటంబ డిజిటల్ కార్డు సర్వేను ప్రత్యేకాధికారి రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సరోజినీపావణి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్ఐలు శ్రీనివాస్, నవీన్ పాల్గొన్నారు.
- తిప్పర్తి : మండలంలోని గంగన్నపాలెం గ్రామంలో అధికారులు సర్వే నిర్వహించారు. ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, తాసీల్దార్ స్వప్న రెండు బృందాలుగా సర్వే నిర్వహించారు. సర్వేలో మండల అధికారులు, మాజీ సర్పంచ్ మర్రి యాదగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.
- త్రిపురారం : మండలంలోని కొణతాలపల్లి గ్రామంలో కుటుంబ డిజిటల్ సర్వేను అధికారులు ప్రారంభించారు. హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్ సర్వేను పరిశీలించి మాట్లాడారు. ఎంపీడీఓ విజయకుమారి, తాసీల్దార్ గాజుల ప్రమీల రెండు టీమ్‌లుగా సర్వే చేస్తున్నట్లు చెప్పారు.
- చండూరు : మున్సిపాలిటీ పరిధిలోని 3వార్డు లక్కినేనిగూడెంలో డిజిటల్ కార్డు సర్వేను ఆర్డీఓ సుబ్రమణ్యం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మునీర్‌అలీ, వైస్‌చైర్మన్ దోటి సుజాతావెంకన్న, ఇన్‌చార్జి ఎంపీడీఓ మాధవరెడ్డి, గట్టుప్పల్, మునుగోడు తాసీల్దార్లు రాములు, శ్రీనివాసు పాల్గొన్నారు.
- మునుగోడు : మండలంలోని జమస్తాన్‌పల్లి గ్రామంలో జరుగుతున్న డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వేను చండూరు ఆర్డీఓ సుబ్రహ్మణ్యం గురువారం పరిశీలించారు. సర్వే బృందంలో ఎంపీడీఓ కె.పూజ, తాసీల్దార్ నరేందర్, డిప్యూటీ తాసీల్దార్ నేలపట్ల సురేశ్, ఆర్ఐ నాగరాజు ఉన్నారు.
- మిర్యాలగూడటౌన్ : పట్టణంలోని 23వ వార్డులో డిజిటల్ సర్వే నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎండీ యూసుఫ్ సర్వేను పరిశీలించారు. ఆయన వెంట కౌన్సిలర్ ఇలియాస్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.
- చందంపేట : దేవరకొండలోని 20వ వార్డుతో పాటు చందంపేట మండలంలోని అచ్చంపేట పట్టి గ్రామంలో అధికారులు డిజిటల్ సర్వే నిర్వహించారు. 160 కుటుంబాల నుంచి వివరాలు సేకరించినట్లు చందంపేట తాసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో దేవరకొండ తాసీల్దార్ సంతోశ్‌కిరణ్, మాజీ సర్పంచ్ లోక్యానాయక్, బద్యానాయక్, అనీల్, శ్రీనివాస్, నజీర్ పాల్గొన్నారు.

సర్వే డేటాను అధికారులు పరిశీలించాలి

- పంచాయతీరాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్

అధికారులకు సూచనలిస్తున్న అనితారామచంద్రన్

నకిరేకల్/కట్టంగూర్, అక్టోబర్ 3 : కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ సర్వే బృందాలు ఇచ్చిన డేటాను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ అనితా రామచంద్రన్ ఆదేశించారు. గురువారం నకిరేకల్ మున్సిపాలిటీలోని 9వ వార్డులో, కట్టంగూర్ మండలం రామచంద్రపురంలో గురువారం నిర్వహించిన సర్వేను ఆమె తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఆమె వెంట జడ్పీసీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ డి. బాలయ్య, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఏపీఓ రమణయ్య, అధికారులు ఉన్నారు.

14 వరకు డీజేలపై నిషేధం

- ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నీలగిరి,అక్టోబర్3 : నల్లగొండ జిల్లాలో ఈ నెల 14వరకు బహిరంగ ప్రదేశాల్లో డీజేల వినియోగాన్ని నిషేధించినట్లు ఎస్పీ శరత్‌చంద్ర పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డీజేలతో శబ్దకాలుష్యం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం పడుతున్నందున నిషేధించినట్లు పేర్కొన్నారు. దీనిని ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేసిన మంత్రి కోమటిరెడ్డి

నీలగిరి,అక్టోబర్3: కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గురువారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. జిల్లా వ్యాప్తంగా ఆరు నియోజకవర్గాల పరిధిలో 900కిట్లు మంజూరు కాగా అందులో నల్లగొండ నియోజకవర్గానికి 300ల కిట్లను కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి రమేశ్, ఎక్సైజ్ అధికారి సంతోశ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

సేఫ్టీ మోకులపై గీత కార్మికులకు శిక్షణ

చండూరు, అక్టోబర్ 3 : మండలంలోని బంగారిగడ్డ గ్రామంలో గురువారం సేఫ్టీ మోకులపై గీత కార్మికులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ స్వాతి, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ధనుంజయగౌడ్, బీసీ కార్పొరేషన్ అధికారులు సైదులు, శ్రీనుకుమార్, గీత పనివారల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శంకరయ్య, ఎక్సైజ్ అధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.

బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జిగా కాన్షీరాం

కట్టంగూర్, అక్టోబర్ 3 : బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జిగా మండలంలోని కల్మెర గ్రామానికి చెందిన కత్తుల కాన్షీరాంను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కాన్షీరాం మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

ప్రభుత్వ విద్యా రంగం బలోపేతానికి కృషి చేద్దాం

- ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న అల్గుబెల్లి నర్సిరెడ్డి

రామగిరి, అక్టోబర్ 3 : ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి సూచించారు. నల్లగొండలోని ఎస్‌బీఆర్ గార్డెన్స్‌లో గురువారం జరిగిన టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డిసెంబర్‌లో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగనున్న యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. మహాసభల నిర్వహణపై సంఘం నాయకులు, కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్. రాములు, కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమళ్ల వెంకటేశం, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు అనిల్‌కుమార్, సోంబాబు, ముక్కెర్ల యాదయ్య, దామోదర్, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంధకారంలో కొండమల్లేపల్లి

విద్యుత్‌సరఫరా లేక అంధకారంలో ఉన్న పట్టణం

కొండమల్లేపల్లి, అక్టోబర్ 3 : కొండమల్లేపల్లి పట్టణంలో గురువారం ఏడు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో పట్టణంలో అంధకారం నెలకొంది. మధ్యాహ్నం పట్టణంలో భారీ వర్షం కురియడంతో ఒంటి గంట సమయంలో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. రాత్రి ఏడు గంటల వరకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచి పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పట్టణంలో పూర్తిగా అంధకారం నెలకొనడం, వర్షంతో రోడ్డుపైనే నీరు నిల్వడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. దోమలబెడదతో ప్రజలు సైతం అవస్థలు పడ్డారు. చివరకు రాత్రి ఏడుగంటల తర్వాత కరెంటు రావడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయమై ట్రాన్స్‌కో ఏఈ దేవుజానాయక్‌ను వివరణ కోరగా సబ్‌స్టేషన్ పరిధిలో 33కేవీలైన్‌లో సమస్య కారణంగా విద్యుత్ ట్రిప్ అయ్యిందని, సమస్యను గుర్తించి సరిచేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు తెలిపారు.

మాల ప్రజాసంఘాల జేఏసీ కన్వీనర్‌గా మధుబాబు

మధుబాబుకు ధ్రువపత్రం అందిస్తున్న నాయకులు

నీలగిరి, అక్టోబర్ 3: మాల ప్రజాసంఘాల జేఏసీ జిల్లా కన్వీనర్‌గా నల్లగొండకు చెందిన లకుమాల మధుబాబు నియామకమయ్యారు. మాలప్రజాసంఘాల జేఏసీ చైర్మన్, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గండమల్ల చెన్నయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి రవి గురువారం సంఘం కార్యాయంలో పలువురిని నియమించి నియామక పత్రాలు అందించారు. కోకన్వీనర్లుగా చింతపల్లి బాలకృష్ణ, అంగరాజు స్వర్ణలత, నామ చక్రవర్తిని నియమించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మాలసంఘం బలోపేతం కోసం సభ్యులు కృషి చేయాలని కోరారు. సమావేశంలో మాల ప్రజాసంఘాల జేఏసీ వైస్ చైర్మన్ బేర బాలకిషన్, బూర్గుల వెంకటేశ్వర్లు, మేక వెంకన్న, గోపోజు రమేశ్‌బాబు, బొప్పాని నగేశ్, సప్పిడి సావిత్రి, యన్నమల్ల అనిల్, రోయ్య కిరణ్, దిండి ప్రసాద్, ముడుసు భిక్షం, రామానుజనేయులు, నాగటి సృజన్, జోసఫ్, యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షురాలు లలిత, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వేర్వేరు చోట్ల ఇద్దరు మృతి

వెంకటయ్య(ఫైల్)

చండూరు, అక్టోబర్ 3 : చండూరు మండలం మెండు వారిగూడెం గ్రామానికి చెందిన మెండు మల్లారెడ్డి(42) గురువారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. మల్లారెడ్డి మధ్యాహ్న సమయంలో తన పొలం వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌లో సమస్య రావడంతో సరిచేసే ప్రయత్నం చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య మెండు రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకన్న తెలిపారు.

దండెంపై బట్టలు ఆరేస్తుండగా..

కేతేపల్లి, అక్టోబర్ 3 : దండెం తీగపై బట్టలు ఆరేస్తుండగా విద్యుదాఘాతానికి గురై వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కాసనగోడు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాసనగోడు గ్రామానికి చెందిన దండుగుల వెంకటయ్య(58) స్నానం చేసిన అనంతరం ఉతికిన బట్టలు ఇంటి ఆవరణలో ఉన్న దండెం తీగపై ఆరవేస్తుండగా.. తీగకు విద్యుత్ ప్రసారమవుతుండడంతో విద్యుదాఘాతానికి గురై కింద పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతడిని ఆస్పత్రికి తరలించేలోపు మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ తేజ తెలిపారు.

ప్రారంభమైన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

నల్లగొండ రాక్‌హిల్స్ కాలనీలో పూజల్లో పాల్గొన్న భక్తులు

రామగిరి, అక్టోబర్ 3: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవాలయాలతో పాటు పలు ప్రాంతాలల్లో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన మండపాల్లో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించారు. జిల్లా వ్యాప్తంగా నవరాత్రోత్సవాలల్లో భాగంగా యువత, భక్తులు భవానీదీక్షలను ఆచరించారు. భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి పూజలు నిర్వహించారు. తొలి రోజు బాలత్రిపుర సుందరీదేవిగా, శైలపుత్రి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

గట్టుప్పల్ : పూజల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ గీతాశ్రీనువాస్

హాలియా : పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనుపమ

కొండమల్లేపల్లి ఎంపీడీఓగా బాలరాజరెడ్డి బాధ్యతలు

కొండమల్లేపల్లి, అక్టోబర్ 3 : కొండమల్లేపల్లి ఎంపీడీఓగా బాలరాజరెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన రాంరెడ్డి చండూరుకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నాగర్‌కర్నూల్ ఎంపీడీఓగా పని చేస్తున్న బాలరాజరెడ్డి బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన బాలరాజరెడ్డికి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. బదిలీపై వెళ్లిన ఎంపీడీఓ రాంరెడ్డిని శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీఓ నర్సింహారావు, ఏపీఓ రాంచంద్రునాయక్, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసై.. శవంగా మారాడు

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్3 : అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతి చెంద